ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :205 బుధవారం మే 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# కాసుల కోసం100 మార్గాలను సృష్టించిన...
# మెదక్ జిల్లా నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- ఏజెంట్ల దందాతో సబ్ రిజిస్ట్రార్ కు అండ?
- ఏజెంట్లతోనే పని కాసులు కొట్టు రిజిస్ట్రేషన్ పట్టు ?
- మెదక్ జిల్లా నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల దందా?
- డాక్యుమెంట్ రైటర్లని బినామీలుగా చేసుకోని మెదక్ జిల్లా నర్సాపూర్ రికార్డు స్థాయిలో వసూళ్లు ?
- పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా ఫైల్ ని బట్టి రేటు ఫిక్స్ చేసినట్లు జిల్లాలో గుసగుసలు
- కాసుల కోసం 100 మార్గాలు సృష్టించిన మెదక్ జిల్లా నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్
- కాసుల కోసమే రాబందుల్లా ఎదురు చూస్తున్న కార్యాలయ సిబ్బంది ? అందరికీ సమర్పించుకోవాల్సిందే








(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మెదక్ జిల్లా నర్సాపూర్ ):మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగాఆ కార్యాలయం మాటున దుకాణాలు కలిసొస్తున్న ఆన్ లైన్ లోసుగులు?వివాదం ఉంటే చాలు మరీ సంతోషం ఇక గుంజుడే గుంజుడు పులి తలలో జింక మెద పెట్టినట్లే కొసమెరుపు ఏమిటంటే అన్నీ వున్న ఏదో ఒక పొర పాటును చూపించి ఇక గుంజుడే వినడానికి వింతలా అనిపిస్తున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కస్టమర్ కంటే ఇక్కడ ఏజెంట్లే ఎక్కువ వున్నారు అని అడిగితే మేమేమి చేయాలి అంటూ కస్సు బుస్సు మీరు ప్రజలని అడగండిఎందుకు ఏజెంట్లని తెచ్చుకున్నారో అంటూ సబ్ రిజిస్ట్రార్ చిందులు మరి డాక్యుమెంటేషన్ తెలువక ఏజెంట్ ని పెట్టుకున్నారు అయితే మరి మీ కార్యాలయంలో బహిరంగ లావాదేవీలు జరుపుతున్నారు అది ఏమిటి అంటే చింత చచ్చిన పులుపు చావలేదు అన్నట్లుగా నువ్వు ఏం రాస్తావో పోయి రాసుకో అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్న ఆ మెదక్ జిల్లా నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆశ్చర్యం అనిపిస్తుంది పలు పత్రికలో కథనాలు వస్తున్న ఏసీబీ దాడులు జరుగుతున్న సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవడంలో జిల్లా స్థాయి అధికారులు విఫలమయ్యారు ఇంత వ్యవహారం జరుగుతున్న కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ తీరు మాత్రం మారడం లేదు యధా రాజ తథా మామూళ్లు వసూళ్ల దందా కొనసాగుతూనే ఉంది వసూళ్లలో పలువురు ప్రజా ప్రతినిదిలకు అధికారులకు సైతం వాటాలు ముట్ట చెబుతు తన స్థానాన్ని కాపాడు కుంటున్నట్లు చేస్తున్నారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మెదక్ జిల్లా నర్సాపూర్ సబ్ రిజిస్ట్రార్ పై ఏసీబీ అధికారులు నిఘా వహించి అక్కడ ఉన్న సీసీ ఫుటేజీ నీ సైతం పరిశీలించి చర్యలు తీసుకోవాలని మెదక్ జిల్లా నర్సాపూర్ ప్రజలు కోరుకుంటున్నారు అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో వేచి చూడండి

మీ మ మన ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రికలో



ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :205 బుధవారం మే 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ప్లాస్టిక్ ముప్పు....



- భూమి భవిష్యత్తుపై పెరుగుతున్న ఆందోళన
- పెరుగుతున్న ప్లాస్టిక్ వినియోగం ప్రమాద సంకేతం
- సూక్ష్మ ప్లాస్టిక్ కణాల కొత్త ముప్పు
- ప్రకృతిని కాపాడాల్సిన సమయం ఆసన్నం

మే 19 (మనప్రజాప్రతినిధి): ఒకప్పుడు ప్లాస్టిక్‌ను ఆధునిక జీవనానికి వరంగా భావించారు. తక్కువ ధర, తేలికగా మోసుకెళ్లే సౌలభ్యం, ఎక్కువకాలం మన్నే లక్షణాలు దీనిని ప్రతి ఇంటిలోకి తీసుకొచ్చాయి. ఇంటి సామగ్రి నుంచి ఆహార ప్యాకెట్లు, వైద్య పరికరాల నుంచి వ్యవసాయ రంగం వరకు ప్రతి చోట ప్లాస్టిక్ విస్తరించింది. కానీ ఒకప్పుడు సౌకర్యానికి చిహ్నంగా కనిపించిన అదే ప్లాస్టిక్ ఇప్పుడు భూమికి పెరుగుతున్న భారంగా మారింది. మనం కొన్ని నిమిషాలు మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులు ప్రకృతిలో వందల సంవత్సరాలు అలాగే ఉండిపోతున్నాయి. ఇటీవల వెలువడిన అంతర్జాతీయ నివేదికలు ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం కోట్ల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు జలవనరుల్లోకి చేరుతున్నాయని హెచ్చరిస్తున్నాయి. పర్యావరణ వ్యవస్థపై ఇది నిశ్శబ్ద సంక్షోభంగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు ప్లాస్టిక్ సమస్య కేవలం చెత్త నిర్వహణ సమస్యగా మిగలలేదు. సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు కొత్త ప్రమాదంగా మారాయి.



పెద్ద ప్లాస్టిక్ వస్తువులు కాలక్రమేణా చిన్న కణాలుగా విడిపోయి గాలి, నీరు, నేలలో కలిసిపోతున్నాయి. తాజా పరిశోధనల్లో నగర గాలిలో కూడా సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు అధికంగా ఉన్నట్లు గుర్తించారు. మనం పీల్చే గాలి, తాగే నీరు, తినే ఆహారంలో కూడా ఇవి చేరుతున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మనిషి శరీరంలోకి ఈ కణాలు చేరడం ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ప్రపంచవ్యాప్తంగా పరిశోధనలు కొనసాగుతున్నాయి.సముద్రాలు కూడా ప్లాస్టిక్ కాలుష్యానికి భారీ కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రపంచ సముద్రాల్లో లక్షల కోట్ల సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు తేలుతున్నాయని అంచనాలు చెబుతున్నాయి. చిన్న చేపలు వాటిని ఆహారంగా భావించి మింగుతున్నాయి. తరువాత పెద్ద చేపలు చిన్న చేపలను తినడం ద్వారా ఈ కాలుష్యం మొత్తం ఆహార గొలుసులోకి ప్రవేశిస్తోంది. చివరికి సముద్ర ఆహారాన్ని వినియోగించే మనుషుల వరకు కూడా ఈ ప్రభావం చేరే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. సముద్ర తాబేళ్లు, పక్షులు, తిమింగలాలు కూడా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ సమస్యకు కారణం కేవలం వినియోగం మాత్రమే కాదు. దాని ఉత్పత్తి కూడా వేగంగా పెరుగుతోంది. ప్రపంచ జనాభా పెరుగుదల, నగరీకరణ, వినియోగ సంస్కృతి పెరగడంతో ప్లాస్టిక్ డిమాండ్ మరింత విస్తరిస్తోంది. ఇటీవల ప్రపంచ దేశాలు ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు కొత్త ఒప్పందాలపై చర్చలు ప్రారంభించాయి. కొన్ని దేశాలు ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులపై ఆంక్షలు కూడా అమలు చేస్తున్నాయి. అయితే చట్టాలు మాత్రమే సరిపోవని, ప్రజల్లో జీవనశైలి మార్పులు కూడా అవసరమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ప్రకృతికి జరిగిన నష్టం ఒక్కరోజులో సరి దిద్దడం సాధ్యం కాదు. కానీ ఇప్పుడే చర్యలు తీసుకుంటే పరిస్థితిని మార్చే అవకాశం మాత్రం ఉంది. వస్త్ర సంచులు ఉపయోగించడం, ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను తగ్గించడం, వ్యర్థాలను వేరు చేయడం, పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చిన్న చర్యలు పెద్ద మార్పుకు దారి తీస్తాయి. ప్లాస్టిక్ మన జీవితంలో భాగమైపోయినా, అది ప్రకృతిని శాశ్వతంగా నష్టపరచకుండా చూసే బాధ్యత మాత్రం మన అందరిదీ. భూమి భవిష్యత్తు కోసం ఇప్పుడే ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

## టీవీకే ప్రభుత్వంపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



- ఎప్పుడైనా ప్రభుత్వం కూలిపోవచ్చని వ్యాఖ్య
- ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని డీఎంకే శ్రేణులకు పిలుపు
- సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండాలని సూచన

2

## పాలమూరు ప్రాజెక్టుపై సీఎం ఫోకస్



-భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని ఆదేశం
-పెండింగ్ బిల్లుల చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్
-సాగునీటి పనులపై నిరంతర పర్యవేక్షణ

హైదరాబాద్, 19 మే (మనప్రజాప్రతినిధి): తెలంగాణలో అత్యంత ప్రతిష్ఠాత్మక సాగునీటి పథకాలలో ఒకటైన పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని పేర్కొంటూ, ఈ అంశంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలమూరు ప్రాంత అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర

2

## మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

-రూ. 262 కోట్ల భృతి విడుదల చేసిన చంద్రబాబు
-లక్షా ముప్పై వేల కుటుంబాలకు ఆర్థిక చేయూత
-మత్స్యకారులకు కొత్త బోట్లు, హార్బర్లపై కీలక ప్రకటనలు
-సాంకేతికతతో అదనపు ఆదాయం పొందాలని సూచన




2

## భరోసా పార్టీ అధినేత అభినయ్ దర్శన్‌పై దాడి....

# తీవ్ర ఉద్రిక్తత

-కారును అడ్డుకుని కత్తులతో దుండగుల దాడి
-పెద్ద కుట్ర దాగి ఉందని అభినయ్ దర్శన్ ఆరోపణ
-పోలీసుల విచారణపై అనుమానాలు వ్యక్తం



2

# టీవీకే ప్రభుత్వంపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు

మెదటి పేజీ తరువాయి



తమిళనాడు, 19 మే (మనప్రజాప్రతినిధి): తమిళనాడులో రాజకీయ వాతావరణం మరోసారి వేడెక్కింది. ప్రముఖ సినీ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంపై డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వం అస్థిరంగా ఉందని, ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. డీఎంకే కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన స్టాలిన్, రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం పూర్తి స్థాయి బలంతో లేదని, ఎప్పుడైనా రాజకీయ పరిస్థితులు మారవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు ముందస్తు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. టీవీకే పార్టీ సొంతంగా నూట ఏడు స్థానాలు గెలుచుకోగా, మిత్రపక్షాల మద్దతుతో ప్రభుత్వం కొనసాగుతోందని స్టాలిన్ పేర్కొన్నారు. కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ, ఇతర మిత్రపక్షాల మద్దతు ప్రస్తుతం ప్రభుత్వానికి కీలకమని వివరించారు. ఈ మద్దతులో మార్పులు చోటుచేసుకుంటే రాజకీయ అస్థిరత తలెత్తే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. అలాగే తిరుగుబాటు చేసిన శాసనసభ్యులపై స్పీకర్ లేదా న్యాయస్థానాలు తీసుకునే నిర్ణయాలు కూడా పరిస్థితులను ప్రభావితం చేయవచ్చని తెలిపారు. రాజకీయ సమీకరణాల్లో చిన్న మార్పు కూడా రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గతంలో ఎన్నో ఎన్నికల ఓటముల తర్వాత కూడా డీఎంకే తిరిగి బలంగా పుంజుకుందని స్టాలిన్ గుర్తు చేశారు. ఈ ఓటమి శాశ్వతం కాదని, రాబోయే ఎన్నికల్లో పార్టీ తిరిగి విజయాన్ని అందుకుంటుందని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. తమిళనాడులో డీఎంకే గుర్తైన సూర్యుడు ఎప్పటికీ అస్తమించడని వ్యాఖ్యానించారు. సామాజిక మాధ్యమాల ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని స్టాలిన్ తెలిపారు. ఒకప్పుడు టీ దుకాణాల్లో జరిగే రాజకీయ చర్చలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు. పార్టీపై వచ్చే విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలని, కార్యకర్తలు డిజిటల్ వేదికల్లో మరింత చురుకుగా ఉండాలని సూచించారు.

# పాలమూరు ప్రాజెక్టుపై సీఎం ఫోకస్

మెదటి పేజీ తరువాయి



పోషించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మంత్రులు, శాసనసభ్యులతో ముఖ్యమంత్రి ఎంసీఆర్ మానవ వనరుల అభివృద్ధి సంస్థలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో కొనసాగుతున్న సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలు, భూసేకరణ పరిస్థితులు, నిధుల విడుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి ప్రాజెక్టును వేగంగా పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు .ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ నిధుల విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. భూములు కోల్పోయిన రైతులు, బాధితులకు సరైన సమయంలో పరిహారం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాలు నిధుల కొరతతో నిలిచిపోకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పనులు ఆగిపోకుండా అవసరమైన నిధులను విడుదల చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాజెక్టుల పూర్తి విషయంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం సహించబోమని సంబంధిత అధికారులకు హెచ్చరించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు రైతుల భవిష్యత్తును మార్చే శక్తి కలిగి ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు భూగర్భ జలాల పరిస్థితి కూడా మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారే అవకాశముందని భావిస్తున్నారు. జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తూ ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సాగునీటి వసతుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఈ సమావేశం ద్వారా స్పష్టమైంది

# మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యం

మెదటి పేజీ తరువాయి



నెల్లూరు, 19 మే (మనప్రజాప్రతినిధి): మత్స్యకారుల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంటలో నిర్వహించిన "మత్స్యకారుల సేవలో" కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, మత్స్యకార కుటుంబాలకు భారీ ఆర్థిక సహాయం అందించారు. వేట నిషేధ భృతి కింద రాష్ట్రవ్యాప్తంగా లక్షా ముప్పై వేల ఏడువందల తొంభై ఆరు కుటుంబాలకు ఇరవై వేల రూపాయల చొప్పున మొత్తం రెండు వందల అరవై రెండు కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్యమంత్రి, సముద్రంలో చేపల వేట అనేది ప్రాణాలతో చేసే పోరాటమని పేర్కొన్నారు. రోజుల తరబడి సముద్రంలో గడిపే మత్స్యకారుల కుటుంబాలు వేట నిషేధ సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గతంలో పదివేలుగా ఉన్న ఆర్థిక సాయాన్ని తమ ప్రభుత్వం ఇరవై వేల రూపాయలకు పెంచిందని తెలిపారు. రెండేళ్లలో మొత్తం ఐదు వందల ఐదు కోట్ల రూపాయల సహాయం అందించామని గుర్తుచేశారు. మత్స్యకారులకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు కీలక హామీలు ఇచ్చారు. అరవై శాతం సబ్సిడీతో రెండు వందల కొత్త మెకనైజ్డ్ బోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన మొత్తాన్ని సులభ వాయిదాల్లో



రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. తీర ప్రాంతాల్లో ఇతర రాష్ట్రాల బోట్లు ప్రవేశిస్తే సహించబోమని, మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు నిఘా పెంచుతామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల రెండు వందల యాభై ఆరు కోట్ల రూపాయలతో తొమ్మిది ఫిషింగ్ హార్బర్లు, ఎనిమిది ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పూర్తైతే ఈ ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అలాగే నెల్లూరు జిల్లాలో ఇరవై ఐదు మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మించనున్నట్లు హామీ ఇచ్చారు. చేపల వేటతో పాటు ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందాలని మత్స్యకారులకు చంద్రబాబు సూచించారు. సముద్రపు నాచు సాగు ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మత్స్యకారులు ఉత్పత్తి చేసే చేపలకు మంచి ధర వచ్చేలా తాను మార్కెటింగ్ బాధ్యత కూడా తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల రక్షణ కోసం సముద్రంలో నాలుగు వేల ఐదు వందల యాభై ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో ప్రజలకు మరింత చేరువ కావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో పాల్గొన్న మత్స్యకారులు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

# దేశాన్ని కలవరపెడుతున్న అత్యాచారాలు

- మహిళల భద్రతపై పెరుగుతున్న ఆందోళన
- రోజురోజుకూ పెరుగుతున్న లైంగిక దాడుల ఘటనలు
- నగరాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా మహిళలపై దాడులు
- కఠిన చట్టాలు ఉన్నా తగ్గని నేరాలు






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్‌తనిఖీలను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ లాఠీ పట్టి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేసిన ఎస్పి..సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి టేకుమట్ల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు చెక్పోస్ట్ తనిఖీలను ఎస్పీ పరిశీలించారు, లాఠీపట్టి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేశారు, సిబ్బంది తన వ్యక్తిగత ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ సామాన్య ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రతి ట్రాన్స్పోర్ట్ వాహనం క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు, చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది కనీస అవసరాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.. అక్రమ రవాణా నిర్మూలన కోసం చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయడం జరిగింద నిరహదారులపై 24 గంటలు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తు న్నామని అన్నారు. పశువుల అక్రమ రవాణా, ఇసుక, వరి ధాన్యం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా పోలీసు శాఖ పటిష్ట నిఘా ఉంచినదని తెలిపినారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో 24 గంటలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికిచేస్తునట్లు తెలిపినారు. ఈ చెక్ పోస్ట్ ల ద్వారా అక్రమ రవాణా, అసాంఘిక కార్య కలాపాలు, అనుమానిత వ్యక్తుల కదలికలపై పూర్తిస్థాయి నిఘా ఉంచామని అన్నారు. వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా, పీడీఎస్ బియం, ఇసుక, పశువుల అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఉంచి రాత్రింబవళ్ళు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్పీతో పాటు సూర్యాపేట రూరల్ సర్కిల్ చెక్ పోస్ట్ ఎస్సై రవీందర్, చెక్ పోస్ట్ విధులు నిర్వహణ సిబ్బంది, జాతీయ రహదారుల సిబ్బంది ఉన్నారు.

# భరోసా పార్టీ అధినేత అభినయ్ దర్శన్‌పై దాడి తీవ్ర ఉద్రిక్తత

మెదటి పేజీ తరువాయి

అల్లూరిసీతారామరాజు జిల్లా, 19 మే (మనప్రజాప్రతినిధి):ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల 'భరోసా' పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన పాస్టర్ అభినయ్ దర్శన్‌పై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం పరిధిలోని చింతపల్లి మండలం నీరుతోటపాలెం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం ప్రకారం, అభినయ్ దర్శన్ తన అనుచరులతో కలిసి కారులో ప్రయాణిస్తుండగా ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు దాడికి దిగినట్లు తెలుస్తోంది. ముందుగా కారుపై కోడిగుడ్లు విసిరి వాహనాన్ని అడ్డుకున్న దుండగులు, అనంతరం ఆయుధాలు, కత్తులతో దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో అభినయ్ దర్శన్‌తో పాటు మరో ముగ్గురు గాయపడినట్లు తెలుస్తోంది. దాడి అనంతరం తీవ్రంగా గాయపడిన అభినయ్ దర్శన్ రోడ్డు పక్కన పడిపోగా, స్థానికులు వెంటనే స్పందించి చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. చికిత్స పొందుతున్న సమయంలో అభినయ్ దర్శన్ మీడియాతో మాట్లాడుతూ పలు సంచలన ఆరోపణలు చేశారు. గతంలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఘటన తరహాలోనే తనపై కూడా పక్కా ప్రణాళికతో దాడి జరిగిందని పేర్కొన్నారు. ఈ ఘటన వెనుక పెద్ద కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసుల విచారణపై తనకు విశ్వాసం లేదని కూడా ఆయన అన్నారు. ఈ కేసులో పోలీసులు సరైన దిశగా దర్యాప్తు చేయడం లేదని ఆరోపించారు. తనపై జరిగిన దాడిని వేరే కోణంలో చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ ఆరోపణలపై పోలీసుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది. దాడి వెనుక ఉన్న కారణాలు, నిందితుల వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

# భారత్‌కు అమెరికా రక్షణ ఒప్పందాలకు గ్రీన్ సిగ్నల్



-నాలుగు వేల కోట్ల విలువైన రెండు కీలక ఒప్పందాలు

-అపాచీ, హోవిజ్జర్ వ్యవస్థలకు అమెరికా అనుమతి

-భారత రక్షణ సామర్థ్యం మరింత బలోపేతం కానున్న సూచనలు

# భారత్‌కు అమెరికా రక్షణ ఒప్పందాలకు గ్రీన్ సిగ్నల్




వాషింగ్టన్, 19 మే (మనప్రజాప్రతినిధి): భారత్‌తో కీలక రక్షణ ఒప్పందాలకు అమెరికా విదేశాంగ శాఖ ఆమోదం తెలిపినట్లు సమాచారం. సుమారు నాలుగు వేల కోట్ల రూపాయల విలువైన రెండు ప్రధాన సైనిక ఒప్పందాలకు అనుమతి లభించినట్లు తెలుస్తోంది. ఈ ఒప్పందం ద్వారా భారతదేశం అమెరికా నుంచి అపాచీ హెలికాప్టర్లకు సంబంధించిన సేవలు, అల్ట్రా లైట్ హోవిజ్జర్ వ్యవస్థలకు మద్దతు పొందనుంది. ఈ ఒప్పందంలో భాగంగా అపాచీ హెలికాప్టర్ల సపోర్ట్ సేవల కోసం దాదాపు పందొమ్మిది కోట్ల ఎనభై లక్షల డాలర్లు ఖర్చు చేయనున్నారు. అలాగే అల్ట్రా లైట్ హోవిజ్జర్ వ్యవస్థల నిర్వహణ, సేవల కోసం ఇరవై మూడు కోట్ల డాలర్లు కేటాయించనున్నారు. ఈ ఒప్పందాల ద్వారా భారత సైనిక సామర్థ్యాలు మరింత బలోపేతం అవుతాయని అమెరికా విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. అపాచీ ప్యాకేజీ అమలులో బోయింగ్, లాక్‌హీడ్ మార్టిన్ సంస్థలు కలిసి పనిచేయనున్నాయి. హోవిజ్జర్ వ్యవస్థల కోసం బీఏఈ సిస్టమ్స్ సాంకేతిక సహకారం అందించనుంది. రక్షణ రంగంలో ఈ సంస్థలు ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. అపాచీ హెలికాప్టర్ సేవలలో ఇంజినీరింగ్, సాంకేతిక మద్దతు, లాజిస్టిక్ సహకారం, నిర్వహణ సేవలు అందించనున్నారు. హోవిజ్జర్ వ్యవస్థల ఒప్పందంలో విడిభాగాలు, మరమ్మతు సేవలు, శిక్షణ కార్యక్రమాలు, సాంకేతిక మద్దతు కూడా ఉండనున్నాయి. దీంతో భారత సైన్యానికి మరింత సమర్థవంతమైన మద్దతు లభించే అవకాశం ఉంది. ఏహెచ్ అరవై నాలుగు అపాచీ హెలికాప్టర్లు ప్రపంచంలో అత్యాధునిక యుద్ధ హెలికాప్టర్లలో ఒకటిగా గుర్తింపు పొందాయి. వీటిలో అత్యాధునిక లక్ష్య గుర్తింపు వ్యవస్థలు, యాంటీ ట్యాంక్ క్షిపణులు, రాత్రి సమయంలో కూడా కార్యకలాపాలు నిర్వహించే ప్రత్యేక సెన్సార్లు ఉన్నాయి. వివిధ వాతావరణ పరిస్థితుల్లో కూడా ఇవి సమర్థంగా పనిచేస్తాయి. భారత సైన్యంలో ఇప్పటికే అపాచీ దళం కీలక పాత్ర పోషిస్తోంది. రాత్రి సమయాల్లో, క్లిష్ట పరిస్థితుల్లో కూడా మిషన్లను విజయవంతంగా పూర్తి చేసే సామర్థ్యం ఈ హెలికాప్టర్లకు ఉంది. తాజా ఒప్పందాలతో భారత రక్షణ వ్యవస్థ మరింత బలపడే అవకాశం ఉందని రక్షణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వీధి కుక్కల నియంత్రణపై సుప్రీంకోర్టు కఠిన వైఖరి

-ప్రజా ప్రదేశాల నుంచి తరలించాలని స్పష్టం

-పాత మార్గదర్శకాలలో మార్పులకు నిరాకరణ

-రాష్ట్రాల అమలుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం



19 మే (మనప్రజాప్రతినిధి): దేశవ్యాప్తంగా వీధి కుక్కల సమస్యపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రజల భద్రత దృష్ట్యా స్కూల్స్, ఆసుపత్రులు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తప్పనిసరిగా తొలగించాలని స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన మార్గదర్శకాలలో మార్పులు చేయాలన్న అభ్యర్థనలను తిరస్కరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఎన్వీ అంజారియా, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. వీధి కుక్కల నియంత్రణకు సంబంధించిన గత ఏడాది జారీ చేసిన మార్గదర్శకాలను సవరించాలని కోరుతూ పలు పిటిషన్లు దాఖలయ్యాయి. అయితే ఇప్పటికే ఇచ్చిన ఆదేశాలు సరైనవేనని, వాటిలో మార్పులు అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. వీధి కుక్కల సమస్యను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడం లేదని ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించింది. జంతు సంక్షేమ బోర్డు సూచించిన నిబంధనలను అనుసరించాలని తెలిపింది. ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల పరిసరాల్లో వీధి కుక్కలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అదే సమయంలో వీధి కుక్కల జనాభా నియంత్రణ కోసం స్టెరిలైజేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని సూచించింది. ప్రతి నగరంలో ప్రత్యేక వ్యాక్సిన్ కేంద్రాలు, స్టెరిలైజేషన్ కేంద్రాలు, షెల్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపింది. ప్రమాదకరంగా మారిన లేదా తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న కుక్కల విషయంలో కారుణ్య మరణం విధానాన్ని అనుసరించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. అయితే దీనిని నిబంధనల ప్రకారం మాత్రమే అమలు చేయాలని పేర్కొంది. అలాగే ఈ కార్యక్రమాలను నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించింది. వీధి కుక్కల దాడుల వల్ల చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలను నిర్లక్ష్యం చేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజల భద్రతతో పాటు జంతు సంక్షేమం రెండింటికీ సమాన ప్రాధాన్యం ఉండాలని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలను నిర్వర్తించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశముందని కూడా హెచ్చరించి

# పోలీస్ పిల్లల ప్రతిభకు ఘన సత్కారం

-పదో తరగతి, ఇంటర్‌లో మెరిసిన విద్యార్థులకు అభినందనలు

-పోలీస్ కుటుంబాల కృషి అభినందనీయమన్న మంత్రి

-ప్రభుత్వ విద్యలో మార్పులతో మెరుగైన ఫలితాలపై ప్రశంసలు



శ్రీకాళహస్తి, 19 మే (మనప్రజాప్రతినిధి): ఇటీవల విడుదలైన పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది పిల్లలకు ఘన సన్మానం నిర్వహించారు. శ్రీకాళహస్తిలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పాల్గొని విద్యార్థులను అభినందించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌తో కలిసి వేదికను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు అనిత కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు కుటుంబాల పిల్లల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని అనిత గుర్తు చేశారు. ఒకవైపు విధి బాధ్యతలు నిర్వర్తిస్తూనే, మరోవైపు తమ పిల్లలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేయడం గొప్ప విషయమని అన్నారు. పోలీసు కుటుంబాల త్యాగం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రుల కష్టానికి తగ్గ ప్రతిఫలం అందించారని చెప్పారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదివే తత్వం విజయానికి మూలమని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో కూడా ఇదే కృషిని కొనసాగించాలని సూచించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విద్యా సంస్కరణలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని అనిత పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు విద్యార్థుల సామర్థ్యాలను పెంచుతున్నాయని తెలిపారు. మెరుగైన బోధన విధానాలు, సౌకర్యాలు విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నాయని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల విజయాలు కుటుంబాలకు మాత్రమే కాకుండా సమాజానికి కూడా గర్వకారణమని అనిత పేర్కొన్నారు. ఇలాంటి సత్కార కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించే అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు.

# రాష్ట్రపతి భవన్‌లో ఈశాన్య కళాకారులకు ప్రత్యేక గౌరవం

## రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన కళాకారులు, చేనేత కార్మికులు



న్యూఢిల్లీ, 19 మే (మనప్రజాప్రతినిధి): ఈశాన్య భారత రాష్ట్రాలకు చెందిన కళాకారులు, చేనేత కార్మికులకు రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేక గౌరవం లభించింది. వివిధ ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు, నేత కార్మికుల బృందం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును రాష్ట్రపతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుంది. భారత సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పడంలో వారి పాత్రను ఈ సందర్భంగా గుర్తించారు. ఈ కళాకారులు దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన "ఎట్ హోమ్" కార్యక్రమంలో విశేష పాత్ర పోషించారు. రెండు వేల ఇరవై ఆరు జనవరి ఇరవై ఆరు తేదీన జరిగిన ఆ కార్యక్రమంలో ఉపయోగించిన ఆహ్వాన కిట్ రూపకల్పనలో ఈశాన్య ప్రాంత కళాకారులు కీలక పాత్ర పోషించినట్లు రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. వారి సృజనాత్మకత, కళా నైపుణ్యం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఈశాన్య ప్రాంతం భారతదేశంలో విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, కళారూపాలకు నిలయంగా గుర్తింపు పొందింది. అక్కడి చేనేత కళలు, చేతివృత్తులు, సంప్రదాయ నమూనాలు దేశ సంస్కృతికి ప్రత్యేక గుర్తింపును తీసుకువస్తున్నాయి. ఆహ్వాన కిట్ల రూపకల్పనలో కూడా ఈ వైవిధ్యాన్ని ప్రతిబింబించేలా కళాకారులు ప్రత్యేక శ్రద్ధ చూపినట్లు సమాచారం. భారతదేశ సాంస్కృతిక వైవిధ్యాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించడంలో ఈశాన్య రాష్ట్రాల కళాకారుల పాత్ర విశేషమని అధికారులు పేర్కొన్నారు. ప్రాంతీయ కళలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ద్వారా స్థానిక కళాకారులకు మరిన్ని అవకాశాలు ఏర్పడుతున్నాయని అభిప్రాయపడుతున్నారు. చేనేత, హస్తకళా రంగాలు కేవలం సంప్రదాయ కళలు మాత్రమే కాకుండా వేలాది కుటుంబాల జీవనోపాధికి ఆధారంగా కూడా నిలుస్తున్నాయి. ఈ రంగాలకు ప్రోత్సాహం అందించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని నిపుణులు భావిస్తున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశం ఈశాన్య ప్రాంత కళాకారులకు ప్రోత్సాహంగా నిలవడంతో పాటు భారత కళా వారసత్వానికి మరింత గౌరవాన్ని తీసుకువచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దేశ వైవిధ్యంలో ఏకత్వాన్ని మరోసారి ప్రతిబింబించిన సంఘటనగా దీనిని పలువురు పేర్కొంటున్నారు.

# సమాజ హితానికి, మంచి పనులకు పాటుపడాలి




మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణం అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడితే రౌడీ షీట్స్ నమోదు చేస్తాం.పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపిస్తాం.లి సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.కేసుల్లో సస్పెక్ట్ షీట్స్, హిస్టరీ షీట్స్, గంజాయి కేసుల్లో షీట్స్ ఉన్న వ్యక్తులకు సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు డివిజన్ స్థాయి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ హాజరై మాట్లాడారు. గతంలో చేసిన పనుల నుండి పాఠాలు నేర్చుకుని సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. సమాజ హితం కోసం, మంచి పనుల కోసం పాటుపడాలని కోరారు. అసాంఘిక చర్యలకు, నేరాలకు పాల్పడుతూ ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ నమోదు చేస్తాము, పిడి యాక్ట్ పెట్టి జైలుకు పంపిస్తాం అని హెచ్చరించారు. ప్రతి నెలా కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని, అందరిపై పోలీసు నిఘా ఉన్నది ప్రస్తుత జీవన శైలి, ఎలాంటి పనులు చేస్తున్నారు అని గమనిస్తున్నాము అన్నారు. మంచి ప్రవర్తన కలిగి ఉంటే ఎలాంటి ఫైరవిలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన చేసి చట్టప్రకారం షీట్స్ ఎత్తి వేస్తామని అన్నారు. అలవాటుగా నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. కేసుల్లో పోలీసు దర్యాప్తులో వేగం, నాణ్యత పెరిగినది పక్కా ఆధారాలతో కోర్టులకు పంపిస్తాం అన్నారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యక్తులపై భౌతిక దాడులకు పాల్పడవద్దని అని కోరారు. కేసుల్లో త్వరితగతిన శిక్షలు అమలౌతున్నాయి అన్నారు. గరిడేపల్లి, మెల్లచెరువు, మునగాల, మోతే పోలీస్ స్టేషన్ ల నందు నమోదైన హత్య కేసుల్లో జీవిత ఖైదీ శిక్షలు పడ్డాయని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఎస్సై ఏడుకొండలు, సాయిరాం, శివ సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి ఎండలు నుండి ఉపాధి హామీ కార్మికులు జాగ్రత్తగా ఉండాలి



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల,జనగామ:జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం,వీరన్నపేట గ్రామంలో మంగళవారం రోజున ఉపాధి హామీ (MGNREGS) కార్మికులకు సర్పంచ్ శైలజ శివశంకర్,ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎండ తీవ్రతలో గ్రామ అభివృద్ధి పనుల్లో శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ కార్మికుల పాత్ర ఎంతో ముఖ్యమైందని తెలిపారు.కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం గతంలో కూడా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.ఎండ వేడిమి కారణంగా వడదెబ్బ తగలకుండా కార్మికులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరవ పాలకవర్గ సభ్యులు,ఉప సర్పంచ్,పంచాయతీ కార్యదర్శి,మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ఎండలు మండుతున్నాయి.. ప్రజలు జాగ్రత్త



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,కొమురవెల్లి, జనగామ: జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లాలో ఎండలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, సూచించారు. ముఖ్యంగా ఉదయం పదకొండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని,ఆ సమయంలో అవసరం లేకుండా బయటకు రావద్దని తెలిపారు. వృద్ధులు,గర్భిణీలు, చిన్నపిల్లలు మరింత జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో 108 ఉచిత అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. డీహైడ్రేషన్‌కు గురికాకుండా తగినంత నీరు,మజ్జిగ, కొబ్బరి నీళ్లు వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని చెప్పారు.ఎవరైనా తీవ్ర అస్వస్థతకు గురైతే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు.ఎండలో వెళ్లేవారు తప్పనిసరిగా గొడుగు,టోపీ ధరించి,వెంట నీళ్ల బాటిల్, తీసుకెళ్లాలన్నారు.ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం అవసరమని మహదేవుని శ్రీనివాస్ సూచించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై సుందరయ్య స్ఫూర్తితో యువత ఉద్యమించాలి
## సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కాంగరి వెంకట్ మావో



మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నలభై ఒకటవ వర్ధంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వెంకట్ మావో,మాట్లాడుతూ సుందరయ్య అనగానే గుర్తుకు వచ్చేది వర్గపోరాటాలను ప్రజా జీవితం మొత్తం కార్మికులు వ్యవసాయ కార్మికుల సంఘం నిర్మాణంతో మొదలైందని,రైతాంగ పోరాటంతో పెనవేసుకుందని పటిష్టమైన విప్లవాత్మక నిర్మాణం కోసం ఆయన కృషి ఎనలేనిదని అన్నారు.సుందర రామ్ రెడ్డి గా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకొని తనకున్నటువంటి వందల ఎకరాలు కార్మికుల కుటుంబాలకు పంచిన ఘనత ఆయనకే దక్కుతుందని కమ్యూనిస్టు క్రమశిక్షణకు ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు.ఆనాడు పార్లమెంటుకు వెళ్లే సందర్భంలో పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లిన గొప్పగణత సుందరయ్య గారిని కొనియాడారు. తను పాఠశాల జీవితంలో ఉండే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో దూకిన సుందరయ్యను తుది శ్వాస వరకు కార్మిక వర్గం దృక్పదమే ముందుకు నడిపిందని అదే ఆయన ప్రత్యేకత అని అంతేకాకుండా మూడ విశ్వాసాలకు తావు లేకుండా కులమత బంధనాలు తెంచుకున్నారని తాను తన భార్య ప్రజల కోసమే పని చేయాలని నిర్ణయించుకున్నారని పార్టీ నాయకత్వం ముందు ప్రకటించి కలిసి జీవించాలని చివరి వరకు అలాగే ఉన్నారని కొనియాడారు.నేడు ఆయన స్ఫూర్తితో యువత విద్యార్థులు కలిసికట్టుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక నిర్ణయాలపై నడుం బిగించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,మండల కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్,కో ఆప్షన్ నెంబర్ ఇబ్రహీం,సిపిఎం నాయకులు పోలోజు శ్రీహరి,ఆముదాల నర్సిరెడ్డి,ముస్తాల ప్రభాకర్,బోయిని మల్లేశం,ఇప్పకాయల శోభ,రాళ్ల బండి భాస్కర్,ఆముదాల రంజిత్ రెడ్డి,బొంగోని భాస్కర్,ఇప్పకాయల రాములు,తుపతి రాజు,తుమ్మలపల్లి అనిల్,బావల్లపల్లి రమ, నూర్ బి,బుట్టి మల్లయ్య,కనకయ్య,కాటంరాములు,చందు,అనిల్ కుమార్,నంగి మైసయ్య,సిద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు పండించేందుకు ముందుకు రావాలి



మనప్రజాప్రతినిధి// దినపత్రిక, చేర్యాల ,జనగామ: జనగామ నియోజకవర్గం. వచ్చే ఖరీఫ్ సీజన్ లో సన్న వరి ధాన్యం పండించేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి పిలుపు నిచ్చారు. మంగళవారం చేర్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మక్కలు,వరి ధాన్యం లిఫ్ట్ చెయ్యడం లో జాప్యం జరుగుతుందనీ గమనించి ఏంసిలోని షెడ్ ఉన్న 1ప్రాంతంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయాలని ఏఎంసి సిబ్బందిని ఆదేశించారు.షెడ్ లోపల ఉన్న వరి,మక్కలను వెంటనే కాంటా చేసి కొనుగోలు చేసి శుభ్రం చేయాలని,ఏఎంసి మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుండి కొనుగోలు ధాన్యాన్ని లారీలు మరియు ట్రాక్టర్ లో తరలించిన ధాన్యాన్ని ఇక్కడ దిగుమతి చేసి సివిల్ సప్లై అధికారుల సమక్షంలో భద్రపరచనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు కూడా అధైర్య పడవద్దని,వచ్చే ఖరీఫ్ లో మాత్రం సన్న వడ్లను పండించాలని,గత మూడు సీజన్ లుగా దొడ్డు రకం వడ్లు పండించడం వలన గోదాం మరియు మిల్లులో స్టోరేజ్ కి ఇబ్బందిగా ఉందని అందుకే రైతులు సన్న వడ్లు పండిస్తే రేషన్ దుకాణాలకు మన ధాన్యాన్ని పంపించనున్నట్లు రైతులకు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కే. హైమావతి



మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం:జనగామ నియోజకవర్గం.మిల్లులో ఎక్కువ మంది హమాలీలను అందుబాటులో ఉంచుకుని ధాన్యం దిగుమతికి వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు.మంగళవారం చేర్యాల మండలం వీరన్నపేట మండలం శివ సాయి బాలాజీ రైస్ మిల్ లో దిగుమతి ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని దిగుమతి చేసే ప్రతి మిల్లుకు నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యం దిగుమతి జరగాలని తెలిపారు.దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచి షిఫ్ట్ లా వారిగా పని చేయించాలని ఆదేశించారు.గ్రామాల్లో స్థానికంగా పని చేసే హమాలీలను సమకూర్చుకుని ఎక్కడ కొనుగోలు కేంద్రాల్లో అక్కడ హమాలీలు పనిచేస్తే మిల్లులో దిగుమతికి ఆలస్యం కాదని ఈ బాధ్యతను స్థానిక తహసీల్దార్ చూసుకోవాలని ఆదేశించారు.ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలజ్మెంట్,ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ దిలీప్ కుమార్,ఏపీఎం తదితరులు ఉన్నారు

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :ప్రజా సమస్యల పరిష్కారంలో ఆనాడు పుచ్చలపల్లి సుందరయ్య వీరోచిత పోరాటం చేశారని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వెలికట్ట గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి పురస్కరించుకొని సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అమ్ముల బాల్ నరసయ్య మాట్లాడుతూ.. భూమి, భూక్తి, పేద ప్రజల విముక్తి కోసం ఆ రోజుల్లో పుచ్చలపల్లి పోరాట త్యాగం చేశారని, పేద ప్రజల పక్షాన పోరాడి కూలి రేట్లు పెంచారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సుందరయ్య పోరాట పటిమ ఎనలేనిదని, ఆయన త్యాగాలు ఎప్పటికీ వృధా కావన్నారు. పేదల పెన్నిధి, భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు ఆశ జ్యోతి, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ సభ్యులు కొమురవెల్లి కనకయ్య, దొమ్మాట రోడ్ల బెల్లమయ్య, అమ్ముల పెద్ద పరశురాములు, రైతులు ఎల్లయ్య, సత్తయ్య, శివ రాజయ్య, బుచ్చయ్య, నర్సింలు, భూమయ్య, నరసయ్య, బాలయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మనప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజక వర్గం.చేర్యాల మండలం చుంచునకోట గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ కార్య కర్త యాట ఆగయ్య కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. యాట ఆగయ్య తన భార్య జగతమ్మతో కలిసి బైక్‌పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో జగతమ్మ అక్కడికక్కడే మృతి చెందారు.ఆగయ్య గాయ పడ్డారు.ప్రమాద విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మంగళవారం వెంటనే చుంచునకోట గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భం గా ఆగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.బాధిత కుటుంబానికి అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ఉన్నారు.

# రైతుల పక్షాన నిలిచిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



-ఐకేపీ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి సత్వర ఆదేశాలు!
-నెల రోజులుగా పేరుకుపోయిన ధాన్యం..వర్షాల భయంతో ఆందోళనలో రైతులు..
-సత్వర చర్యల కోసం కలెక్టర్,అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన జనగామ ఎమ్మెల్యే పల్లా

మన ప్రజాప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజక వర్గం :జనగామ నియోజకవర్గం.చేర్యాల మండలం చుంచన కోట గ్రామ శివారులోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎదుర్కొంటున్న సమస్యలపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,తక్షణమే స్పందించారు.కేంద్రంలో సరైన సదుపాయాలు లేకపోవడం,టార్పాలిన్లు అందుబాటులో లేకపోవడం వల్ల నిల్వ ఉంచిన ఒడ్లు చెదలు పడుతున్నాయని,నెల రోజులుగా ధాన్యం పోసినా తరలించడం లేదని రైతులు మంగళవారం ఎమ్మెల్యేను అడ్డుకుని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.వర్షాలు వస్తే పంట మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కన్నీరు మున్నీ రయ్యారు.రైతుల గోడును ఓపికగా ఎమ్మెల్యే విని వెంటనే జిల్లా కలెక్టర్,డీసీఎస్ఓ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.సమస్య తీవ్రతను వివరించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదు.వెంటనే ధాన్యాన్ని తర లించేలా చర్యలు తీసుకోండి అని అధికారులకు తెలిపారు.ప్రజా సమ స్యలపై తక్షణమే స్పందించి,అన్నదాతకు కొండంత అండగా నిలిచిన జననేత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి చుంచనకోట రైతాంగం కృతజ్ఞతలు తెలియజేసింది

# మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశం



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 19: మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం చేగుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం చైర్మన్ తాడెం వెంగల్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఉష్ గత 3 నెలలకు సంబంధించిన ఆదాయ,వ్యయాలకు సంబంధించిన వివరాలను పాలకవర్గం సభ్యులకు చదివి వినిపించారు.అనంతరం సభ్యులందరూ అభివృద్ధి పనులు, పలు అంశాలపై ఏకగ్రీవంగాతీర్మానాలు చేసి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడతూ కొనుగోలు కేంద్ర ల లో ఎలాంటి సమస్య ఉన్న చైర్మన్ కి గాని, డైరెక్టర్ లకు సంప్రదించాలని రైతులు ఎవరు అధైర్య పడకూడదని, ప్రతి గింజను ప్రభుత్వం కొంటుందని, అన్నారు, సమావేశంలో డైరెక్టర్లు ఎత్తిన పలు సమస్యలపై వెంటనే సంబంధిత స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో తో మాట్లాడడం జరిగింది, అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయనికి కొత్తగా 25 కాంటాలు వచ్చినాయని,అవుసరం ఉన్న వారు (వి ఏ ఓ లు )వచ్చి, పాతవి ఇచ్చి కొత్తవి తీసుకుగలరని అన్నారు ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, అన్నం ఆంజనేయులు, కాషాబోయిన శ్రీనివాస్, మొహమ్మద్ రఫీ, శ్రీధర్ రెడ్డి, పక్కిర్ నాయక్, కుర్మ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 19:నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరమని మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగల్ రావు,చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ అన్నారు. మంగళవారం చేగుంట మండలం చిన్న శివనూరు గ్రామానికి చెందిన బొల్ల మహేష్ కు రూ.60,000రూపాయలు, వల్లభపూర్ గ్రామానికి చెందిన, బత్తుల కొమరయ్య కు 15000 రూపాయలు, విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి అదేశాల మేరకు వారి కుమారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి
# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,తరిగొప్పుల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం. తరిగొప్పుల మండలం సోలిపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన అల్ల బాలరాజు కుమారుడు రామచరణ్ రోడ్డు ప్రమా దంలో అకాల మరణం చెందారు.ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మంగళవారం వెంటనే సోలిపురం గ్రామానికి చేరుకొని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు.అనంతరం రామ చరణ్, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. చేతికొచ్చిన కొడుకు నూరేళ్ల జీవితం రోడ్డు ప్రమాదంలో ముగిసిపోవడం అత్యంత బాధాకరం.బాలరాజు కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చ లేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.బాధిత కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# 2013 నుంచి జలమండలిలో గులాబీ జెండాదే విజయం

-జలమండలిలో ఉద్యోగుల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం
-ఉద్యోగుల సంక్షేమానికి బీఆర్ఎస్ హయాంలో కీలక నిర్ణయాలు
-ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితి అరవై ఒక సంవత్సరాలకు పెంపు
-రెండు దఫాల్లో డేబైమూడు శాతం పీఆర్సీ అమలుకు కృషి చేశాం.
-కార్మికుల కోసం హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాం.
-బాణం గుర్తు గెలిపిస్తే పెండింగ్ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తాం.
-పెండింగ్ డిఏ బకాయిలు,కొత్త పీఆర్సీ అమలుకు కృషి చేస్తాం.
-ప్రతి కుటుంబానికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ భరోసా
-ఉద్యోగుల భవిష్యత్తు కోసం బాణం గుర్తుకే మద్దతు ఇవ్వండి
-బీఆర్టీయూ ఆధ్వర్యంలో జలమండలి ఉద్యోగుల విస్తృత స్థాయి సమావేశం
-ముఖ్యఅతిథిగా హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం: జనగామ నియోజక వర్గం. హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు గుర్తింపు సంఘం ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ లో మంగళవారం జనగామ ఎమ్మెల్యే పల్లా,నివాసంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఆధ్వ ర్యంలో జలమండలి ఉద్యోగుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశానికి బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా యూనియన్ గౌరవ అధ్య క్షులు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాల్గొని కార్మిక ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ...గత పదమూడు ఏళ్లుగా జలమండలి కార్మికులు గులాబీ జెండాను తమ గుండెల్లో పెట్టుకున్నారని గుర్తుచేశారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన రెండు గుర్తింపు సంఘం ఎన్నిక ల్లో విజయం సాధించి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశామని తెలిపారు. ఎన్ఎమ్ఆర్ కార్మికుల సమస్యలను నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,మంత్రి టి.హరీష్ రావు సహకారంతో పరిష్కరించామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయోపరిమితిని అరవై ఒక సంవత్స రాలకు పెంచడం ద్వారా జలమండలి సిబ్బందికి ప్రయోజనం కలిగింద న్నారు.అలాగే రెండు దఫాలుగా దాదాపు డేబై మూడు శాతం పీఆర్సీ అమలు చేసి ఉద్యోగుల ఆర్థిక భద్రతకు కృషి చేశామని తెలిపారు.కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం హెల్త్ కార్డుల సౌకర్యం తీసుకువచ్చా మని గుర్తుచేశారు.రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో 'బాణం' గుర్తుపై జి.రాంబాబు యాదవ్ పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమం నుంచే బాణం గుర్తు కార్మిక హక్కుల ప్రతీకగా నిలిచిందన్నారు.బాణం గుర్తును గెలిపిస్తే కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమ బదీ కరిస్తామని, సిబ్బంది కొరత నివారణకు చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు .కొత్త పీఆర్సీ అమలు,పెండింగ్‌లో ఉన్న టీఏ బకాయిల చెల్లింపు,ప్రతి ఉద్యోగి కుటుంబానికి పది లక్షల హెల్త్ ఇన్సూరెన్స్,ఎన్‌పీఎస్ ఉద్యోగులకు గ్రాట్యుటీ కల్పన కోసం పోరాడతామని తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వంపై పల్లా రాజేశ్వర్ రెడ్డి విమర్శలు గుప్పించారు.గుర్తింపు సంఘం ఎన్నికల ప్రకటనను రాజకీయంగా ప్రచారం చేసుకుంటున్నారని, కానీ ఉద్యోగుల ప్రాథమిక సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. జలమండలిలో ఉన్న సిబ్బంది కొరత,కొత్త నియామకాల లేమి, ఉద్యోగుల విభజన సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.జలమండలి గుర్తింపు సంఘం ఎన్నికలు ఉద్యోగుల భవిష్యత్తును నిర్ణయించే కీలక ఘట్టమని పేర్కొన్నారు.అనుభవం ఉన్న నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన అవసరం ఉంద న్నారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కముగానీ యూనియన్ బాణం గుర్తుకే ఉద్యోగులంతా ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.